ప్రజాశక్తి
సోమవారం 22 జనవరి 2024 5
శ్రీ సత్యసాయి

యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం పక్కన ఉన్నా భవనంలో యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయాన్ని ఆసంఘం నాయకులు ఆదివారం ప్రారంభించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఎన్‌జిఒ అధ్యక్షులు నరసింహులు, సీనియర్ నాయకులు లక్ష్మీపతి, ముస్తాక్ కార్యాలయాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం తీసుకోస్తున్న నూతన జాతీయ విద్యావిదానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఉపాధ్యాయ సమస్యలపై చర్చించి, ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మారుతి, బాబు, మహంతి, చెన్నకేశవులు, శ్రీనివాసులు, అనిల్, రామకృష్ణ, నాసీర్, క్షీరలింగేశ్వర, నంజప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయ ప్రారంభోత్సవంలో నాయకులు

నూతన చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-హిందూపురం

లారీ డ్రైవర్ల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన చట్టాన్ని ఉపసంహకరించుకోవాలని ఆల్ ఇండియా ట్రాన్స్‌పోర్టు అండ్ డ్రైవర్స్ హెల్ప్ లైన్, లారీ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ శివశంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అబ్బాస్, నూర్ మహమ్మద్, షబ్బీర్, సాయి, నంది, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సంఘంలో రాజకీయాలకు తావులేదు..

హిందూపురం : వాల్మీకి సంఘంలో రాజకీయాలకు సంబంధం లేదని, వాల్మీకి కులస్తులకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని, సభ్యులు ప్రస్తుతం ఉన్న అడహక్ కమిటీ, నిర్మాణ కమిటీని కూడా రద్దు చేశామని అడహక్ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతు కొంత మంది వాల్మికి నాయకులు అందరిని కలుపుకుని పోకుండా గ్రూపు రాజకీయాలు చేసి వాల్మీకి సంఘాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారన్నారు. వాల్మీకి సోదరులు దీనిని గమనించి ఎవరు ఆ కమిటీకి డబ్బులు ఇవ్వరాదన్నారు. త్వరలో నిర్ణయించే కొత్త కమిటీ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో వాల్మికి సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవరత్నాలపై అవగాహన

హిందూపురం : ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆదివారం పట్టణంలోని సప్తగిరి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ పిఒలు వాలంటీర్లకు ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నలపై అవగాహన కార్యక్రమాన్ని సేవామందిరంలోని అంధుల పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగ ప్రభుత్వ పథకాలు, అమలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మంజూనాథ్, ఎఒ గంగిరెడ్డి, అంధుల పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ కరీం, ఎన్ఎస్ఎస్ పిఒలు ప్రకాష్, నాగేంద్ర, వాలంటీర్లు పాల్గొన్నారు.

అభయ నిస్వార్థ ఫౌండేషన్ ప్రవేశ పరీక్ష

హిందూపురం : స్థానిక ఎంజిఎం ఉన్నత పాఠశాలలో అభయ నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎంఇఒ గంగప్ప, పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాల క్యూఆర్ కోడ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ. అభయ నిస్వార్థ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు లబ్ది చేకూరుతోందని అన్నారు. ఈ పరీక్షల్లో 253 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సామ్రాజ్యం, పెన్నోబులం, శ్రీధర మూర్తి, రామాంజనేయులు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఘనంగా యోగి వేమన జయంతి ఉత్సవాలు

హిందూపురం : యోగి వేమన జయంతి ఉత్సవాలను శ్రీ ప్రబోధానంద స్వామి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తల్లి సర్కిల్ నుంచి బెంగళూరు రోడ్డులో ఉన్నా వేమన సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైసిపి నేత వేణురెడ్డి, మధుమతి రెడ్డితో పాటు రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, కొండూరు వేణుగోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, మదన గోపాల్ రెడ్డి, పరమేష్ రెడ్డి, సుబ్బిరెడ్డిపల్లి బ్రహ్మానందరెడ్డి, సుబ్బిరెడ్డిపల్లి సుబ్బిరెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై నిర్బంధం

మంత్రిని అడ్డుకున్నారని కేసులు నమోదు
పలుచోట్ల బలవంతంగా శిబిరాల తొలగింపు
చలో విజయవాడ వెళ్లొద్దంటూ నోటీసులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు 41 రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సమ్మెపై ప్రభుత్వం నిర్బంధాన్ని పెంచేందుకు సిద్ధమైంది. దీక్ష శిబిరాలను తొలగించే ప్రయత్నం ఒకవైపు చేస్తూనే చలో విజయవాడకు వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ముందస్తు అరెస్టులకు సిద్ధమవుతున్నారు.

మంత్రి పర్యటన అడ్డుకున్నారని పది మందిపై కేసులు

ఉరవకొండలో జరుగుతున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు చూసేందుకెళ్లిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అంగన్‌వాడీ కార్మికులు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లారు. అయితే ఆయన వినతిపత్రం తీసుకోవడానికి ముందుకు రాకపోవడంతో కాన్వాయ్‌కు అడ్డంగా కూర్చున్నారు. దీనిపై పోలీసులు పదిమందిపై కేసు నమోదు చేశారు. తహశీల్దారు ఫిర్యాదు మేరకు ఉరవకొండ పోలీసులు పది మందిపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. అయితే అధికారులెవరూ దీన్ని ధ్రువీకరించడం లేదు. సిఐటియు నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, ఎఐటియుసి నాయకులు చంద్రాయుడుతోపాటు మరికొంత మందిపై కేసు నమోదయినట్టు సమాచారం. అంతేకాకుండా ఉరవకొండలో దీక్షా శిబిరాన్ని శనివారం రాత్రి పోలీసులు తొలగించారు.

దీక్షా శిబిరాల తొలగింపు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంగన్‌వాడీలు చేపడుతున్న దీక్షా శిబిరాలను తొలగించాలని పోలీసులు ఒత్తిళ్లు పెంచుతున్నారు. ఉరవకొండలో ఇప్పటికే తొలగించగా, పెద్దవడుగూరు, యల్లనూరు మండలాల్లోనూ వీటిని ఆదివారం తెల్లవారేలోపు తొలగించేశారు. అన్ని చోట్లా తొలగించాలని ఒత్తిడి పెంచుతున్నారు. తొలగించకుంటే చర్యలుంటాయని హెచ్చరికలు సైతం పోలీసులు జారీ చేస్తుండటం గమనార్హం.

చలో విజయవాడ అడ్డుకునేందుకు నోటీసులు ,అరెస్టులు

41 రోజలుగా అంగన్‌వాడీలు దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో చలో విజయవాడ కార్యక్రమాన్ని అంగన్‌వాడీలు చేపట్టారు. అయితే విజయవాడకు వెళ్లడానికి వీల్లేదంటూ పోలీసులు అంగన్‌వాడీ వర్కర్సు అండ్ హెల్పర్సు యూనియన్ నాయకులు, కార్యకర్తలకు నోటీసులు జారీ చేస్తున్నారు. హిందూపురంలో ప్రాజెక్టు కార్యదర్శి లావణ్యకు నోటీసులివ్వడమే కాకుండా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. కెవిపిఎస్ నాయకులు రమణను కూడా అరెస్టు చేశారు. ఆదివారం రాత్రికి మరింత మందిని అరెస్టు చేయడానికి పోలీసులు సమయత్తమయ్యారు.

పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సిఐటియు, అంగన్వాడీ నాయకులు

అంగన్వాడీలను హెచ్చరిస్తున్న పోలీసులు

హిందూపురం రైల్వేస్టేషన్‌లో పహారా కాస్తున్న పోలీసులు

కదిరి వైసిపిలో ముసలం

సమన్వయకర్త వైఖరితో పెరిగిన అసంతృప్తి
బుజ్జగించేయత్నంలో మంత్రి

ప్రజాశక్తి, కదిరి టౌన్

కదిరి వైసిపి నాయకుల్లో ముసలం మొదలైంది. చాపకింద నీరులా అసంతృప్తుల సంఖ్య పెరుగుతోంది. కొత్తగా నియమించిన నియోజకవర్గ సమన్వయకర్త వైఖరితో పలువురు నాయకులు పార్టీకి దూరం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అసంతృప్తవాదులను బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు.

కదిరి వైసిపి సమన్వయకర్తగా మక్బూల్‌అహ్మద్‌ను అధిష్టానం ఇటీవల నియమించింది. అయితే ఆయన అనుసరిస్తున్న వైఖరి నియోజకవర్గంలోని పలువురు నాయకులకు నచ్చడం లేదని తెలుస్తోంది.. ఆమాత్యుడి అండదండలతో నూతన సమన్వయ కర్త గా నియమితులైన ఆయన సిట్టింగ్ ఎమ్మెల్యేను, దశాబ్దాల పాటు పార్టీ కోసం పనిచేసిన ఇతర నేతలను కలుపుకొని వెళ్లకుండా ఒంటెద్దు పోకడలను అవలంభిస్తున్నారన్న విమర్శలు ఆ పార్టీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. పార్టీ ముఖ్యనాయకులకు దూరంగా ఉంటూ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో పర్యటిస్తున్నారని ఆయన పర్యటనకు కూడా ప్రజల నుండి తగిన మద్దతు లభించలేదని అసమ్మతి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలా ఉండగా నియోజకవర్గంలోని పలువురు అసంతృప్తవాదులు పార్టీని వీడి టిడిపిలో చేరుతున్నారు. తలుపుల, నల్లచెరువు, ఎన్పీకుంట మండలాల నుంచి పలువురు టిడిపిలో చేరుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నూతన సమన్వయకర్త ఇక్కడి పరిస్థితులను మంత్రికి వివరించినట్లు సమాచారం. దీంతో పార్టీ నేతలను ఒక్కతాటి పై తెచ్చేందుకు మంత్రి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా శనివారం ఉరవకొండ నుండి పుంగనూరు వెళ్తున్న మంత్రికదిరి పట్టణంలోని అసమ్మతి నేతల ఇళ్లకు వెళ్లి వారిని బుజ్జగించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యేను కలిసేందుకు ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులో లేకపోవడంతో చేసేది లేక ఇతర అసమ్మతి నేతలను కలిసి బుజ్జగించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. పార్టీ అధికారం లోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని, నామినేటెడ్ పదవులు కట్టబెడతామని హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుత సమన్వయ కర్తకు కదిరి నియోజకవర్గం కొత్త అని పైగా పార్టీ కోసం పనిచేసిన దాఖలాలు లేవని ఆయనను ఇప్పుడే చూస్తున్నామని నియోజకవర్గ ప్రజలే కాకుండా ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు కూడా చెబుతున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో అసంతప్తిగా ఉన్న వజ్ర భాస్కర్ రెడ్డి వైసీపీని విడిచి బిజెపిలో చేరారు. అయితే ఆ పార్టీలో జిల్లా స్థాయి పదవులు పొందిన ఆయన కొన్ని అనివార్య కారణాలవల్ల బిజెపి సభ్యత్వానికి రాజీనామా చేశారు. 23వ తేదీ మంగళవారం ఉరవకొండలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

పురం వ్యవసాయ మార్కెట్‌లో
చింత పండు వ్యాపారాలు ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం నుంచి చింత పండు వ్యాపారాలను మార్కెట్ యర్డు చైర్‌పర్సన్ ఫిర్దోస్ భాను ఖలీల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో సోమవారం, గురువారం రెండు రోజుల పాటు చింత పండు వ్యాపారాలు జరుగుతాయన్నారు. మంగళవారం, శుక్రవారం ఎండు మిరప కాయల వ్యాపారాలు నిర్వహిస్తారన్నారు. ప్రారంభం రోజు దాదాపు 600 టన్నుల చింత పండు వచ్చిందన్నారు. కర్పూరి రూ. 26వేలు ధర పలకగా ఫ్లవర్ రూ. 8వేల నుంచి 14 వేల వరకు ధర పలికిందన్నారు. రైతులందరూ మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ అసోసియేషన్ వారితో పాటు అధికారులు పాల్గొన్నారు.

వ్యాపారులతో మాట్లాడుతున్న యార్డు చైర్‌పర్సన్ ఫిర్దోస్ బాను ఖలీల్

మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు

మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ ఎస్‌పి. మధుసూదన్

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

మైనార్టీ సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందనిస్టేట్ మైనార్టీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌పి. మధుసూదన్ పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలకు కలిపి అనంతపురం కేంద్రంగా పనిచేస్తున్న ఈ శాఖ ద్వారా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు తమ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. సత్యసాయి జిల్లాలో 2.11 లక్షల మంది మైనార్టీలు ఉన్నారన్నారు. ఇందులో ముస్లింలు, క్రిస్టియన్లు ఉన్నారన్నారు. ప్రభుత్వం మైనార్టీ కుటుంబాల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయడమే గాక విద్యార్థులకు కూడా వైఎస్ఆర్ విద్యా కానుక, వసతి దీవెన లాంటి పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌పి మధుసూదన్ మైనార్టీలకు అందిస్తున్న పథకాలపై ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు అంశాలను వెల్లడించారు.

ప్రశ్న : సత్యసాయి జిల్లాలో మైనార్టీలకు ఇస్తున్న పథకాలు ఏవి ?

జవాబు : జిల్లాలో సుమారు 2.11 లక్షల మంది మైనార్టీలు ఉన్నారు. ఆయా కుటుంబాలకు వ్యక్తిగత రుణాలు అందిస్తున్నాము. పౌర సరఫరా శాఖ అందిస్తున్న నిత్యావసర సరుకులను లబ్ధిదారులకు అందించడానికి ప్రత్యేక వాహన సదుపాయం మొబైల్ డిస్పెన్స్ యూనిట్ వాహనాలు (ఎండియు) కొనుగోలు పై 90 శాతం సబ్సిడీతో 32 వాహనాలను మైనార్టీలకు పంపిణీ చేశాం. ఒక్కొక్క వాహనం 5.80 లక్షలు ఖరీదు చేస్తోంది. వీటి వల్ల మైనార్టీ సోదరులు వారి కుటుంబాలను పోషించుకునే అవకాశం కల్పించాం. ఇందుకు ప్రభుత్వం 2.38 కోట్లు మంజూరు చేసింది. వైయస్సార్ చేయూత పథకం ద్వారా 45 నుండి 60 సంవత్సరాల వయసు కలిగిన మహిళలకు రుణాలు

అందిస్తున్నాము. ప్రతి ఏటా 18,750 రూపాయల ప్రకారం ఇప్పటివరకు మూడు విడతల్లో 8,249 మందికి అందించాం. నాలుగవ విడత నిధులు మంజూరుకు జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపాం. త్వరలో 4వ విడత మంజూరు అయ్యే అవకాశం ఉంది. ఈ నాలుగు విడతలు కలిపి ఒక్కొక్కరికి రూ. 75 వేలు అందించడమే ప్రభుత్వం లక్ష్యం. ఈ మొత్తం పూర్తిగా ఉచిత ఆర్థిక సహాయంగా ప్రభుత్వం అందిస్తోంది.

ప్ర: మైనార్టీ విద్యార్థులకు అందిస్తున్న సాయం గురించి ...

జ : విద్యార్థులకు అందించే సదుపాయాలు మా పరిధిలో లేవు. అవి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అమలు చేస్తోంది. ఆ శాఖ పరంగా అందిన సమాచారం మేరకు 2022-23 వరకు జగనన్న విద్యా, వసతి పథకం క్రింద 3868 మంది విద్యార్థులకు రూ.3.72 కోట్లు నిధులు అందించారు. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా 4026 మంది విద్యార్థులకు రూ. 6.20 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇదిగాక ఇమాములకు నెలకు రూ.10 వేలు, మౌజర్లకు రూ. 5 వేలు, పాస్టర్లకు రూ. 5 వేలు ప్రభుత్వం అందిస్తోంది జిల్లాలో 117 చర్చిలు, 328 మసీదులు ఉన్నాయి.

ప్ర : కేంద్రం నుంచి మైనార్టీలకు ఏలాంటి సాయం అందుతోంది.?

జ : పిఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 రకాల చేతివృత్తుల వారికి రుణాలు మంజూరుకు తగిన ప్రతిపాదనలు పంపాము. ఒక్కొక్క లబ్ధిదారునికి లక్ష రూపాయల వరకు రుణ సదుపాయం ఉంది.5 శాతం వడ్డీతో 18 కంతుల్లో రుణం చెల్లించాల్సి ఉంది. పిఎం విశ్వకర్మ పథకం గురించి మైనార్టీలలో చైతన్యం తీసుకురావడానికి సచివాలయాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాము.

ప్ర : మైనార్టీలకు మీరు ఇచ్చే సలహాలు ఏమిటి?

జ : మైనార్టీ వర్గాలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి. ముఖ్యంగా విద్యార్థులను బాగా చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి.

ప్ర : మీ శాఖలో సిబ్బంది కొరత ఉందా.?

జ : మా శాఖలో సిబ్బంది కొరత ఉంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలను పర్యవేక్షిస్తున్నాం. సత్యసాయి జిల్లా కొత్తగా ఏర్పడినందున ఇక్కడ కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

లవమ్మ కొండలో కార్చిచ్చు

స్పందించని అటవీశాఖ అధికారులు

ప్రజాశక్తి కదిరి అర్బన్

మండల పరిధిలోని కుమ్మరి వాండ్లపల్లి సమీపాన ఉన్న కదిరి కొండ (లవమ్మకొండ) ఆదివారం అగ్నికి ఆహుతి అవుతుంటే పట్టించుకునేవారు కరువయ్యారు. కదిరి కొండ అంటే ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి సంబంధించిన కొండ అని స్థానికులు భావిస్తారు. పట్టణానికి కూత వేట దూరంలో ఉన్న ఇలాంటి కొండ అగ్నికి ఆహుతి అవుతుంటే ఇంతవరకు అటవీశాఖ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని ప్రజలు వాపోతున్నారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంటే ఆ నిధులు అటవీ సంపదను కాపాడుకోవడానికి ఖర్చుపెట్టి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంలో కూడా అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం లవమ్మ కొండ అగ్నిప్రమాదంలో కాలిపోతుంటే పట్టించుకునేవారు లేరని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అటవీ సంపదను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

లవమ్మ కొండలో మంటలు

మోకాళ్లపై నిరసన తెలుపుతున్న పట్టు రైతు సంఘం నాయకులు, రైతులు

పట్టు రైతులకు ఇన్సెంటివ్ విడుదల చేయాలి

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పట్టు రైతులకు ఇవ్వాల్సిన ఇన్సెంటీవ్‌ను వెంటనే విడుదల చేసి, రైతులను ఆదుకోవాలని పట్టు రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పట్టు రైతులకు విడుదల చేయాల్సిన ఇన్సెంటీవ్‌ను వెంటనే ఇవ్వాలని డిమెండ్ చేస్తు చేపట్టిన ఆందోళన ఐదవ రోజుకు చేరింది. ఆదివారం పట్టు గూళ్ల మార్కెట్ ముందు పట్టు రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టు రైతులు నడి రోడ్డుపై మోకాళ్ల నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, ఒపిడిఆర్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతు రాష్ట్రంలో మల్బరి రైతులను జగనన్న ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. పట్టు రైతులకు న్యాయం జరిగే వరకు తామ నిరవదిక సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతు సంఘం నాయకులు సిద్దారెడ్డి, జయరామిరెడ్డి, రీలర్ల అసోసియేషన్ నాయకులు ముస్తఫాతో పాటు పెద్ద ఎత్తున రైతు సంఘం నాయకులు, రైతులు, రీలర్లు పాల్గొన్నారు.

జగన్‌ను నమ్మినందుకు చిప్పే గతి

అంగన్వాడీల ఆవేదన

పెనుకొండలో చేతిలో ఖాళీ కొబ్బరిచిప్పలు పట్టుకుని అంగన్వాడీల నిరసన

ప్రజాశక్తి-పెనుకొండ

సిఎం జగనన్నను నమ్మినందుకు మాకు చిప్పే గతి అని అంగన్వాడీల ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో భాగంగా 41వ రోజైన ఆదివారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు వినూత్నంగా చేతిలో ఖాళీ కొబ్బరిచిప్పలు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. వీరికి సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని, లేనిచో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంజినప్ప, యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు జయమ్మ, బావమ్మ, సెక్టార్ లీడర్లు వరలక్ష్మి, పార్వతమ్మ పాల్గొన్నారు.

మడకశిరలో 41 సంఖ్య ఆకారంలో కూర్చొన్న అంగనవాడీలు

ముదిగుబ్బ శిబిరంలో లెనిన్‌కు నివాళి

ముదిగుబ్బ : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. లెనిన్ వర్ధంతి సందర్భంగా శిబిరంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కమ్యూనిస్టు పార్టీ యోధుడు, సిఐటియు సృష్టికర్త, కార్మికుల కోసం ఎన్నో త్యాగాలు చేసిన వ్యక్తి లెనిన్ అని ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, వెంకటేశు, పోతులయ్య, మునాఫ్, యూనియన్ అధ్యక్షురాలు రజియా, అంగన్వాడీలు పాల్గొన్నారు

మడకశిర : సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టి 41 రోజులు అయిన సందర్భంగా మడకశిరలో అంగన్వాడీలు వినూత్నంగా 41 సంఖ్యలో కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. యూని యన్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి మాట్లాడుతూ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు.

చిలమత్తూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన శిబిరంలో అంగన్వాడీలు సమ్మెను కొనసాగించారు. వీరికి సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. సోమవారం చలో విజయవాడకు పిలుపుని చ్చారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సిఐటియు నాయకులు లక్ష్మినారాయణ, అంగన్వాడీ సంఘం నాయకురాళ్లు శోభమ్మ, శారద, రామతులసి, ఈశ్వరమ్మ, జయమ్మ, పద్మక్క, మాలీనా పాల్గొన్నారు.

హిందూపురం : ఇచ్చిన హామీని నెరవేర్చాలని, ప్రభుత్వం నిర్బంధం ఆపాలని కోరుతూ అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సిఐటియు, కెవిపిఎస్ నాయకులతో పాటు అంగన్వాడీలు కలిసి ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపా రు. ర్యాలీని పోలీసులు అడ్డుకోవడానికి యత్నించారు. అయినా వాటిని లెక్క చేయకుండా ఆందోళన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

స్పందించకపోవడం సిగ్గుచేటు

41 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీలు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని సిఐటియు, కెవిపిఎస్, అంగన్వాడీ నాయకులు విమర్శించారు. సామాజిక సాధికార న్యాయం అని విజయవాడలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహం పెట్టడం మంచిదే కానీ సామాజిక న్యాయం ఎక్కడ ఉందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 41 రోజుల నుండి లక్షా ఎనిమిది వేల మంది ఆడపడుచులు తమ సంసారాన్ని, పిల్లలను వదిలి కడుపు చేత పట్టుకుని నడిరోడ్ల మీద కూర్చొని సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఉన్న ధరలకు అనుగుణంగా మాకు కనీస వేతనం పెంచమని అడిగితే తమ మీద ఎస్మా ప్రయోగించడం దారుణమైన సంఘటన అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులతో పాటు అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి లావణ్య, నాయకులు శిరీషా, శైలజ, నామ్మ, వరలక్ష్మితో పాటు పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

నాయకుల అరెస్టు..బస్సు, రైల్వే స్టేషన్లలో పోలీసుల పహారా

జగనన్నకు చెబుదాం కార్యక్రమంతో విజయవాడం వెళుతున్న కెవిపిఎస్, అంగన్వాడీ నాయకులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, అంగన్వాడి వర్కర్ అరుణమ్మలను పోలీసులు అదుపులోకి తీసుకుని వన్‌టౌన్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి లావణ్యను అదపులోకి తీసుకుని వన్‌టౌన్ స్టేషన్‌కు తరలించారు. ఇది చాలదన్నట్లు టూటౌన్ సిఐ రీయాజ్ ఆహ్మద్ తన సిబ్బందితో రైల్వే స్టేషన్‌లో పహారా కాస్తు చలో విజయవాడ కార్యక్రమానికి అంగన్వాడీలు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో పాటు మరి కొంత మంది పోలీసులు బస్సు స్టేషన్, కార్ల స్టాండ్‌ల వద్ద పహరా కాశారు.

లేపాక్షి : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీలు సమ్మెను కొనసాగించారు. వీరికి సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకుడు నరసింహప్ప, యూనియన్ నాయకురాళ్లు ధనమ్మ, శివమ్మ, భాగ్యమ్మ, రత్నమ్మ, కవిత, సునీత, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సిఐటియు నాయకుల ముందస్తు అరెస్ట్

లేపాక్షి : అంగన్వాడీల సమస్యల పై చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమా నికి వెళ్లకుండా ఆదివారం స్థానిక సిఐటియు నాయకుడు నరసింహప్పను ఎస్ఐ గోపి, ఎఎస్ఐ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్ట్ చేశారు. నరసింహప్ప మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమ అరెస్ట్‌ల ద్వారా ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తుందని మండిపడ్డారు. ఎన్ని అవరోధాలు సృష్టించినా ఉద్యమాన్ని విజయవంతం చేస్తామన్నారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం జైలు కైనా వెళ్తాం కానీ ఉద్యమాన్ని ఆపబోము అన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో సిఐటియు నాయకుడు నరసింహప్ప

ముదిగుబ్బ శిబిరంలో లెనిన్‌కు నివాళులర్పిస్తున్న అంగన్వాడీలు

లేపాక్షిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ..

చిలమత్తూరులో..

ఎన్ని జెండాలు ఏకమైనా వైసిపిదే విజయం : మంత్రి

ప్రజాశక్తి-పరిగి

రాబోయే ఎన్నికల్లో ఎన్ని జెండాలు, ఎన్ని పార్టీలు ఏకమైనా వైసిపి విజయాన్ని అడ్డుకోలేరని, 175 సీట్లు గెలుస్తామని స్త్రీ శిశు శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ తెలిపారు. ధీమా వ్యక్తం చేశారు. మంత్రి చేపట్టిన ఆత్మీయ పలకరింపు కార్యక్రమం ఆదివారం మండల పరిధిలోని కాలువపల్లి గ్రామం నుంచి ప్రారంభమై శాసనకోటలో ముగిసింది. మంత్రి మీడియాతో మాట్లాడుతూ వైఎస్ షర్మిల వ్యాఖ్యలపై స్పందించారు. రాష్ట్రాన్ని ముక్కలు చేసిన, జగన్‌ను జైల్లో పెట్టిన సోనియాగాంధీతో షర్మిల కలిసి పనిచేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని మరో వందేళ్లయినా ప్రజలు మర్చిపోరన్నారు. సిఎం జగన్ రాష్ట్ర అభివృద్ధికి నిధులు తీసుకురావడం కోసం కేంద్రంతో పని చేశారు తప్ప బిజెపితో పొత్తు పెట్టుకోలేదన్నారు. సిఎం జగన్‌పై వ్యక్తిగత ఆరోపణలు చేసి తమ మౌనాన్ని పరీక్షించద్దని హెచ్చరించారు. టిడిపి అధినేత చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో కొడిగెనహళ్లి రఫిక్ క్రేన్ ద్వారా ఉషశ్రీచరణ్, హిందూపురం ఎంపి అభ్యర్థి శాంతను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు ప్రభాకర్, నరసింహారెడ్డి, శివశంకర్, గిరి, పాల్గొన్నారు.

చంద్రబాబువి కక్షపూరిత రాజకీయాలు :మంత్రి

పెనుకొండ : చంద్రబాబుది కక్ష పూరిత రాజకీయం కాగా జగన్‌ది స్వచ్ఛమైన రాజకీయం అని మంత్రి, పెనుకొండ నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కెవి.ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. మంత్రి మండల పరిధిలోని మావటూరు పంచాయతీలో పర్యటించారు. ఆమెకు ముందుగా పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత ఆమె సత్తారుపల్లిలోని వినాయకుని ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం వైసిపి సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి ఇంటి వద్దకు చేరుకొని అక్కడి నుంచి మావటూరు గ్రామం వెళ్లి ప్రచారం చేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని హిందూపురం ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మతో కలిసి ప్రారంభించారు. అక్కడి నుంచి సుద్దబట్లపల్లి వెళ్లి గ్రామంలో పర్యటించారు. మావటూరులో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేత పెనుకొండ జట్టుకు రూ. 50వేలతో పాటు ట్రోఫీ, రన్నర్స్ మావటూరు జట్టుకు రూ. 25వేలతో పాటు ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి నాగరాజు, ఎంపీటీసీ శివయ్య, జడ్పీటీసీ శ్రీరాములు, ఎంపీపీ రామ్మోహన్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు సూర్యప్రకాష్ రెడ్డి, మండల కన్వీనర్ బాబు, రొద్దం జడ్పీటీసీ అక్కులప్ప, ఎంపీపీ చంద్రశేఖర్, నాయకులు జయరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నారాయణ రెడ్డి, సుధమ రాజశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నరసింహ, వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మావటూరులో మంత్రి ఉషశ్రీచరణ్‌కు పూలమాల వేసి స్వాగతం పలుకుతున్న ప్రజలు

టిడిపిలోనే బిసిలకు రాజకీయ ప్రాధాన్యత

ప్రాణం ఉన్నంత వరకూ టిడిపిలోనే..: జయహో బిసి సదస్సులో మాజీ మంత్రి పల్లె

ప్రజాశక్తి-కొత్తచెరువు

బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించింది టిడిపినేనని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. ప్రాణం ఉన్నంత వరకూ టిడిపిలోనే కొనసాగుతానని, కొందరు వైసిపి నాయకులు తనపై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి ఆరోపణలకు బెదిరేదే లేదన్నారు. స్థానిక శ్రీవిద్య కళాశాలలో ఆదివారం జిల్లా వాల్మీకి సాధికార కమిటీ అధ్యక్షుడు రామాంజనేయులు అధ్యక్షతన 'జయహో బిసి' సదస్సు నిర్వహించారు. పల్లె మాట్లాడుతూ బిసి సామాజిక వర్గానికి అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించింది ఎన్టీఆర్, చంద్రబాబే అన్నారు. వైసిపి ప్రభుత్వంలో బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేశారే కానీ నిధులు కేటాయించకుండా అణచివేతకు గురిచేశారన్నారు. నియోజకవర్గంలో 193 చెరువులను నీటితో నింపుతామని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పాదయాత్ర చేపట్టడం బూటకమని, నాలుగున్నరేళ్లలో చేయలేని పని ఒక నెలలో ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించా రు. టిడిపి, జనసేన పార్టీ నాయకులు కలిసికట్టుగా పని చేసే పార్టీని గెలిపించాలని సూచించారు. అంతకుముందు జయహో బిసి బైక్ ర్యాలీని నారేపల్లి గ్రామంలో పల్లె ప్రారంభించారు. వందలాది మంది బైకు ర్యాలీగా మైలసముద్రం, కేసాపురం, కోడప్పగానిపల్లి, మైలేపల్లి, లింగారెడ్డిపల్లి, కొత్తచెరువు, నాగిరెడ్డిపల్లి, తలమర్ల, పోతులకుంట, లోచర్ల మీదుగా కొత్తచెరువు చేరుకున్నారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కొల్లకుంట అంజన్నప్ప, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినా రాయణ, జిల్లా అధికార ప్రతినిధులు ఎస్.శ్రీనివాసులు, సోమశేఖర్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు రంగయ్య, జనసేన జిల్లా అధ్యక్షులు పత్తి చంద్రశేఖర్, వడ్డెర సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు పల్లపు రవీంద్ర, కార్యదర్శి సుధాకర్, మండల కన్వీనర్ రామకృష్ణ, పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, నాగేంద్రప్రసాద్, ఆలకుంట శ్రీనివాసులు, పాల్గొన్నారు.

జయహో బిసి సదస్సులో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

పల్లె సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక

స్థానిక వివేకానంద పాఠశాల ఆవరణలో వైసిపి నాయకులు కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, మైలసముద్రం చంద్రశేఖర్, వార్డ్ మెంబర్ రవి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయశంకర్‌తో పాటు 100 మంది టిడిపిలో చేరగా పల్లె రఘునాథ్‌రెడ్డి పసుపు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. వీరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారా యణ, కిష్టప్ప, కేసప్ప, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, వైవి మురళి పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారికి కండువా వేస్తున్న కందికుంట

టిడిపి అధికారం చేపట్టడం ఖాయం

ప్రజాశక్తి-కదిరి టౌన్

రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన, టిడిపి కూటమి అధికారం చేపట్టడం ఖాయమని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని 22వ వార్డుకు చెందిన కర్నల్ రిహాన్‌తో సహా 25 మంది వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వారికి కందికుంట పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కందికుంట మాట్లాడు తూ వైసిపి పాలనలో పేదల నుంచి వ్యాపార వర్గాల వరకూ ప్రతి ఒక్కరూ తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఆ పార్టీని ప్రస్తుతం ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు పవన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

26న ఉచిత వైద్య శిబిరం

గోరంట్ల : బెంగళూరుకు చెందిన సప్తగిరి హాస్పిటల్ సహకారంతో పట్టణంలోని షాదీ మహల్‌లో ఈ నెల 26వ తేదీ సామాజిక సేవాకర్త ఉమర్‌ఖాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. శిబిరంలో గుండె, నరాలు, కిడ్నీ జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తారు. మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

మందులతో మూర్ఛ వ్యాధి నయం

ప్రజాశక్తి-కదిరి టౌన్

మూర్ఛ రోగం ప్రాణాంతకం కాదని, క్రమం తప్పకుండా మందులు వాడితే తప్పక నయమవుతుందని ప్రముఖ నరాల వైద్యులు విజయవాడకు చెందిన డాక్టర్ గోపాలం శివనారాయణ తెలిపారు. పట్టణంలోని ఎన్జీవో హోంలో ఆదివారం జన విజ్ఞాన వేదిక కదిరి శాఖ ఆధ్వర్యంలో మూర్ఛ వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఆయన 80 మంది మూర్ఛ రోగులకు వైద్య పరీక్షలు చేసి 4 నెలలకు సరిపడా మాత్రలను నామమాత్ర ధరకే ఇచ్చారు. మూర్ఛ రోగులు ఒంటరిగా ప్రయాణం చేయవద్దని, ప్రధానంగా నిప్పు, నీరు, ఎత్తయిన ప్రదేశాల వద్దకు వెళ్లకూడదన్నారు. తదుపరి వైద్య శిబిరం మే 19వ తేదీ నిర్వహిస్తామని జెవివి జిల్లా ఉపాధ్యక్షులు బి.నర్సారెడ్డి తెలిపారు. శిబిరంలో డాక్టర్ మహబూబ్ బాషా, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రమేష్, కొండారెడ్డి పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో మాట్లాడుతున్న డా. గోపాలం

సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

ఈ నెల 23వ తేదీ అనంతపురం జిల్లా ఉరవకొండలో సిఎం జగన పర్యటన నేపథ్యంలో ఆదివా రం జిల్లా ఎస్‌పి మాధవ్‌రెడ్డి, ఎఎస్‌ఎల్ అధికారులతో కలిసి సత్యసాయి విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ ఈ నెల 23న సిఎం జగన్ గన్నవరం నుంచి నేరుగా సత్యసాయి విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో 9:45 గంటలకు చేరుకుంటారన్నా రు. 10 గంటలకు ఎయిర్ పోర్ట్ నుంచి బయల్దేరి ఉరవకొండ గవర్నమెంట్ జూనియర్ కళాశాలకు వెళ్తారన్నారు. అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొని తిరిగి 2:30 గంటలకు ఉరవకొండ నుంచి సత్యసాయి విమానాశ్రయానికి చేరుకుంటారన్నారు. ఇక్కడి నుంచి గన్నవరం వెళ్తారన్నారు. ఎస్పీతో పాటు ఎఎస్పీ విష్ణు, డీఎస్పీ వాసుదేవన్, ఎఆర్డీఎస్పీ జెడ్.విజయ్ కుమార్, ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, పోలీస్, సంబంధిత అధికారులు ఉన్నారు.

సిఎం భద్రతా ఏర్పాట్ల పరిశీలిస్తున్న ఎస్పీ, అధికారులు

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన టిడిపి నాయకులు

60 కుటుంబాలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తిలి-ధర్మవరం టౌన్

పట్టణంలోని 8వ వార్డు కేశవ్‌నగర్ కౌన్సిలర్ బ్రహ్మయ్య, వార్డ్ ఇన్‌ఛార్జి ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి నివాసంలో 60 కుటుంబాలు టిడిపి నుంచి వైసిపిలో చేరాయి. వారికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వైసిపి కండువా వేసా సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలిపారు. చేనేతలకు ఏటా రూ. 24 వేల చొప్పున ఇచ్చారన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించామని, మరోసారి వైసిపిని ఆదరించాలని కోరారు. వైసిపి గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. చేరిన వారు మాట్లాడుతూ సిఎం జగన్ పాలన పట్ల ఆకర్షితులై వైసిపిలో చేరామన్నారు. కార్యక్రమంలో కేశవ్‌నగర్ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదం జరగకముందే మేల్కోండి

రొద్దం : మండల పరిధిలోని పెనుకొండ–పావగడ ప్రధాన రహదారిలో పెద్దపల్లి బస్టాప్ వద్ద రోడ్డు పక్కనే దాదాపు 200 మీటర్ల పైన 10 అడుగుల లోతుతో కాలువ ఉంది. దీంతో ఈ మార్గంలో రాక పోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిలో నిత్యం వాహనాల రాకపోకలు ఉంటాయని, రోడ్డు పక్కనే లోతైన కాలువ ఉండడంతో ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రధానంగా రాత్రివేళ కొత్త వ్యక్తులు, రూట్ తెలియని వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. కావున అధికారులు స్పందించి రక్షణ గోడ ఏర్పాటు చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

ప్రమాదాలకు అవకాశం ఉన్న పెద్దపల్లి బస్టాప్ ప్రాంతం

మోడు బారిన చెట్టు.. క్రీడా మైదానంలో అడ్డు

మడకశిర : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణం మధ్యలో ఓ చింత చెట్టు పూర్తిగా ఎండిపోయింది. ఈ చెట్టు నుంచి ఎండిన కొమ్మలు నిత్యం రాలి పడుతున్నాయి. దీనికి తోడు క్రీడా మైదానంలో విద్యార్థులు ఫుట్‌బాల్, క్రికెట్, తదితర ఆటలు ఆడుతూ ఉంటారు. ఉదయం, సాయంత్రం క్రీడాకారులు, పెద్దలు వాకింగ్ చేస్తుంటారు. ఎండిన కొమ్మలు ఎవరి మీద అయినా పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కావున సంబంధిత అధికారులు ఈ చెట్టును తొలగించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

కళాశాల ఆవరణలో ఎండిపోయిన చింత చెట్టు

అవార్డు అందుకుంటున్న కవి గురుకాశీవిశ్వనాథ్

ధర్మవరం కవికి శ్రీశ్రీ కళావేదిక అవార్డు

ధర్మవరం టౌన్ : ఇటీవల హైదరాబాద్‌లోని శ్రీత్యాగరాయ గాన సభలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 127వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. అందులో ధర్మవరం పట్టణానికి చెందిన యువ కవి దోరనాల గురు కాశీ విశ్వనాథ్ పాల్గొని 'సరైన నాయకున్ని ఎన్నుకో' అనే తన కవిత్వంతో సభికులను ఆకట్టుకున్నారు. దీంతో గురు కాశీ విశ్వనాథ్‌ను శ్రీశ్రీ కళావేదిక ఛైర్మన్ ప్రతాప్ ఘనంగా సన్మానించి శ్రీశ్రీ కళావేదిక అవార్డు అందజేశారు. సందర్భంగా పట్టణ కవులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు కలెక్టరేట్‌లో స్పందన

పుట్టపర్తి క్రైమ్ : ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించేందు కోసం సోమవారం స్పందన గ్రీవెన్స్‌ను యథా తథంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీ, ఆధార్ కార్డ్ నకలు, ఫోన్ నెంబర్ అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటించాలన్నారు.

గ్రామాల్లో వైసిపి ముమ్మర ప్రచారం

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని కొండాపురం పంచాయతీలో మంత్రి ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఆయన ఆదివారం స్థానిక నాయకులతో కలిసి గాజులవాండ్ల పల్లి, ముద్దలకుం ట్లపల్లి, రెడ్డిచెరువుకట్ట, మరువపల్లి, రాగిమాకులపల్లి, కొండాపురం గ్రామాల్లో పర్యటించారు. గడప గడపకూ వెళ్లి సిఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి అనిత వెంకట రమణ, ఎంపీటీసీ సునంద జయ చంద్రారెడ్డి, నాయకులు కాంగారెడ్డిపల్లి గోవిందరెడ్డి, నాగార్జున రెడ్డి, సర్పంచి సరోజ నాగేనాయక్, ఉప సర్పంచి రాజారెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, అగ్రి ఛైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, గంపల రమణారెడ్డి, పీవీ శివారెడ్డి, హరినాథ్‌రెడ్డి, సమరసింహారెడ్డి, సాయి, నరేంద్రరెడ్డి, నాగరాజు, రవి పాల్గొన్నారు.

వైఎస్ షర్మిలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

కొత్తచెరువు : ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పదవీ బాధ్యతలు చేపట్టనున్న తరుణంలో మండల కన్వీనర్ బెల్లం నజీర్ మోహన్, పలువురు నాయకులు ఇడుపులపాయలో ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని ఆమెకు వివరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని వారికి ఆమె సూచించారు.

విభేదాలు వీడి సమిష్టిగా పని చేయండి : కందికుంట

ప్రజాశక్తి-నంబులపూలకుంట

నాయకులు విభేదాలు వీడి రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం సమిష్టిగా సైనికుల్లా పని చేయాలని కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. మండల పరిధి లోని పడమట నడింపల్లి పంచాయతీలోని వడ్డేపల్లిలో ఆదివారం కందికుంట ఆధ్వర్యంలో 40 కుటుంబాలు టిడిపిలో చేరాయి. కందికుంట మాట్లాడుతూ ఎన్నికలకు 40 రోజులు గడువు మాత్రమే ఉందని, మండల, గ్రామీణ స్థాయిలో నాయకులు అంతర్గత వ్యవహారాలు పక్కనపెట్టి కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి టిడిపిని గెలిపించాలని కోరాలన్నారు. వడ్డేపల్లి గ్రామంలో పార్టీ కోసం పని చేసిన సీనియర్ నాయకుడు వెలిచలమల బసిరెడ్డిని కందికుంట అభినందించారు.

కందికుంట సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు

40 కుటుంబాలు టిడిపిలో చేరిక

వడ్డేపల్లిలో 40 కుటుంబాలు టిడిపిలో చేరగా వారికి కందికుంట పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారు మాట్లాడతూ టిడిపి విధానాలు నచ్చి చంద్రబాబు, కందికుంట మీద నమ్మకంతో పార్టీలో చేరామని, టిడిపి గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో వెంకటయ్య, చిన్నరమణయ్య, రమణయ్య, బాబు, గణేష్, వీరనారాయణ, జగన్నాథం, నాగేశ్వర, శకుంతలమ్మ, లక్ష్మీనాయక్, వెంకటస్వామి, సోమశేఖర్, ఆంజనేయులు, రత్నమయ్య, పవన్, నారాయణ, రామచంద్రనాయక్, మహేంద్ర, రామాంజనేయులు, రాజాబాబు, రమణ ఉన్నారు. కార్యక్ర మంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్‌నాయుడు, నాయకులు, అంజనప్పనాయుడు, దండే గంగశేఖర్, మౌలాసాహెబ్ పాల్గొన్నారు.

కదిరిలో నూతన హాస్పిటల్ ప్రారంభం

కదిరి టౌన్ : పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులో డాక్టర్ హుస్సేన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. కందికుంట ఆసుపత్రిలోని పలు విభాగాలను సందర్శించారు. ఆయన మాట్లాడు తూ కదిరి పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో పాటు ఎండోస్కోప్, తదితర వాటితో ఆసుపత్రి ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందించాలని యాజమాన్యంను కోరారు. మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా కూడా ఆసుపత్రిని సందర్శించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న కందికుంట ప్రసాద్

స్వాతంత్ర్య పోరాటయోధుల చిత్రపటాల ప్రదర్శన

పెనుకొండ : పట్టణంలోని షాదీమహల్‌లో ఏర్పాటు చేసిన ముస్లిం స్వాతంత్ర్య పోరాటయోధులు, మహనీయుల చిత్రపటాల ప్రదర్శనను ఆదివారం బాబాఫకృద్దీన్ దర్గాకు కాబోయే వంశపారంపర్య పీఠాధిపతి సలావుద్దీన్ బాబా అలియాస్ నజర్ హుస్సేని, బ్రహ్మకుమారి డా.హేమలత ప్రారంభించా రు. మహమ్మద్ కమృద్దీన్ అలీ గ్లోబల్ ట్రస్ట్ ఛైర్మన్ కలీముల్లా, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్‌బాషా మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో ముస్లింలు గాంధీ, సుబాస్ చంద్రబోస్ లాంటి మహనీయులకు అనుచరులుగా ఉండి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణ ప్రాయంగా వదిలేశారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సద్దాం హుస్సేన్, అల్ కౌసర్ సేవా సంస్థ అధ్యక్షులు అహ్మది, లాయర్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ముదిగుబ్బ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ తిరుమల సేవేనాయక్ సూచించారు. మండల పరిధిలోని సానేవారిపల్లెలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. చేతివృత్తుల వారి జీవనోపాధి, వృత్తి నైపుణ్యాన్ని పెంపొం దించడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ఎంపిడిఒ కవిరాజ్ వివరించారు. సర్పంచ్ శ్రీదేవి శ్రీనాథ్ మాట్లాడుతూ ప్రజలు ఆయా పథకాలను ఉపయోగించుకుని జీవన ప్రమాణాలను పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మలకవేమల సర్పంచి వెంకటరమణ పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి పట్టణంలోని 3వ వార్డ్‌లో ఆదివారం టిడిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ బిసిల రక్షణ చట్టం తేవడం చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలకు వివరించా రు. ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్, మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు దయాల ఉమాపతి, బేకరీ నాయుడు, మేకల ఈశ్వర్, చెన్నప్ప, వెంకటరాముడు, రమణ, ఈశ్వరప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు